***కల్పనకో కమ్మని కల...***

***ఆ కలలో ఓ చక్కదనాల పుత్తడిబొమ్మ.***

***ఆ బొమ్మ సరసనే ఓ అందాల రాజకుమారుడు.***

ఆ బొమ్మ ఎవరోకాదు— తనే! రాజకుమారుడి పేరూ రాజే!

# కల్పన

## శ్యామల





ఇద్దరూ చేతులు పట్టుకొని నవ్వుతూ, కబుర్లు చెప్పుకుంటూ, మల్లెల సౌరభాల్లో చల్లని గాలుల్లో మునిగి తేలుతూ, ఆ సాన్నిహిత్యంలో ప్రపంచాన్నే మరిచి— ఇదంతా కలే!

ఆ రోజు కల్పనకి బాగా గుర్తు. ఎస్. ఎస్. ఎల్. సి. రిజల్ట్సు వచ్చాక స్కూలుకి వెళ్లి రిజిష్టరు తీసుకు వస్తున్నది. మార్కులయితే బాగా వచ్చాయికాని కాలేజీలో చేరటానికి అనుకూలించని ఇంటి పరిస్థితులు తనవి. స్నేహితులందరూ 'ఏ గ్రూప్ తీసుకోవాలి' అని మాట్లాడుకుంటూంటే తను ఒంటరిగా మిగిలిపోయినట్లు ఫీలయి, కళ్లల్లో నీళ్లు ఉబుకుతుంటే మెల్లగా స్కూలు బయటకు వచ్చేసింది ఒక్కతే.

అలా వచ్చేస్తూ— రోడ్డుపైన అటూ ఇటూ చూడకుండా తలదించుకొని వచ్చేస్తూ— తనను తానే ఓదార్చుకోవటానికి ప్రయత్నించింది కల్పన. 'కాలేజీలో చేరకపోతేనేమిటే, టైపు నేర్చుకుంటాను' అనుకుంది కల్పన. ఎదురుగా కనిపిస్తున్న టైపు ఇన్‌స్టిట్యూట్‌ని చూస్తూ. మరి కొంత దూరంలోనున్న 'విద్యుత్ సౌధ'లో నించి వెలుపలికి వస్తున్న అమ్మాయిలను చూస్తూ— 'మరో ఏడాదిలో నేనూ ఇలాగే

చక్కగా అలంకరించుకొని పెద్ద ఆఫీసులో ఉద్యోగం చేయనూ...' అనుకుంది.

పదహారేళ్ళ కల్పనకి జీవితంలోని సర్దాలంటే యిష్టం వుండటంలో అసహజమేమీ లేదు. ఇంటి ఆర్థిక పరిస్థితులు ఆ సరదాలు తీర్చలేనివి కావడంలో అ సహ జ మే మీ లేదు. తీరని కోరికలను కలల్లో తీర్చుకోవటం కల్పనకి అలవాటు!

ఆలోచిస్తూ వస్తున్న కల్పన చటుక్కున ఆగిపోయింది.

కళ్ళు నులుపుకొని మరీ చూసింది, నయనానందకరమైన ఆ దృశ్యాన్ని.

ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేక అలాగే నిలబడిపోయింది కాస్సేపు.

ఇంతకీ కల్పనని అంతగా ఆకర్షించిన దేమిటంటే —

వో చక్కని చీర! గులాబీపూల సౌకుమార్యం పుణికి పుచ్చుకున్నట్లున్న రోజా రంగు షిఫాన్‌చీర దానిమీద జరీతో కుట్టిన పూలు. వో షాపుముందర అందంగా వ్రేలాడదీసి ఉంది.

కల్పనకి ఆ చీర ఎంతగా నచ్చిందో చెప్పలేం. దగ్గరకు వెళ్లి చూసింది. ఇంకా అందంగా కనిపించింది. ధర చీటీ చూసి వో నిట్టూర్పు విడిచికూడా, ఎలాగయినా ఆ చీరకొని కట్టుకోవాలని నిశ్చయించుకుంది ఆ క్షణానే!

ఇంటికి వెళ్లేసరికి రాము మామయ్య వచ్చి ఉన్నాడు విజయవాడనించి.

"హలో, కల్పనా, స్కూల్‌ఫైనల్ పాసయినావట కదా! నిజంగానే!?" కళ్ళు పెద్దవిచేసి విస్మయంగా అడిగాడు.

"పో మామయ్యా! నేను పాసవటమే అంత ఆశ్చర్యమా నీకు?" మూతి ముడుచుకుంది కల్పన.

"ఆశ్చర్యం కాదేమిటి? నిజం చెప్పు కాపీకొట్టావా?" రహస్యంగా అడిగాడు.

"అసలు నాతో మాట్లాడకు!" ఉడుక్కుంటూ లోపలికి నడిచింది.

"నీకు 'కల్పన' అని కాక 'సత్యభామ' అని పేరుపెడితే బాగుండేది!" లోపలికి వస్తూ అన్నాడు.

మార్కుల రిజిస్టరు అతనిపైకి విసిరేసింది.

"నిజంగా ఇన్ని మార్కులు నీవేనా? ...పొరపాటున ఇంకెవరి రిజిస్టరో నీకు ఇచ్చి ఉంటారు!... అరె, నీదేనే, నీ పేరే ఉంది దీనిపైన. ఏం చేసుకుంటావే ఇన్ని మార్కులు?!"

"అమ్మా, చూడు" ఏడుపు ముఖంతో ఫిర్యాదు చేసింది కల్పన. "ఎన్నాళ్ళుంటావు మామయ్యా, నువ్విక్కడ?" కోపంగా అడిగింది.

"మనకి ఈ ఊరికే బదిలీ అయింది అమ్మడూ! ఇప్పట్లో కదలం"

తలుపు చప్పుడవటంతో లేచి వెళ్ళింది కల్పన. కళ్లలో ఆ అందమైన చీరె మెదులుతున్నది. అది కట్టుకుంటే ఎలా ఉంటుందనే ఊహే మదిలో కదులుతున్నది.

తలుపు కొట్టిన ఆగంతకుడు "రాము ఉన్నాడాండీ?" అని అడిగాడు, తదేకంగా కల్పనని చూస్తూ.

"ఉన్నాడు కూర్చోండి" అంది కల్పన తడబాటుగా.

అంతలోనే వచ్చాడు రాము. "రావోయ్, రాజూ! ఇల్లు తేలికగానే తెలుసుకున్నావా? ... ఈ అమ్మాయి మా అక్కయ్య కూతురు కల్పన — కల్పనా, వీడు నా ప్రాణ మిత్రుడు కనకరాజు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు ప్రస్తుతం" అంటూ పరిచయం చేశాడు.

కనకరాజు ఆకర్షణీయమైన విగ్రహం కల్పనని వెంటనే ఆకట్టుకుంది.

ఆ సాయంత్రం, "నీ కేదయినా గిఫ్ట్ కొనిపెడతాను కల్పనా, బజారుకి రా" లని రాము అడిగినపుడు బట్టలషాపుకి తీసుకు వెళ్ళింది అతన్ని.

కల్పన చూపించిన చీర ధర చూసి, "ఇంకొకటి ఏ ద యి నా తీసుకుందూ! అయినా నువ్వువేసుకొనేవి చీరలు కాదు కదా, వోణీలేగా!" అన్నాడు రాము.

"స్కూల్ ఫైనల్ కూడా అయిపోయింది. ఒక్కటయినా చీరె లేకపోతే ఎలా మామయ్యా?" ముద్దుగా అడుగుతుంటే ఏమీ అనలేకపోయాడు.

షాపుఅతను సమస్య అర్థం చేసుకున్నాడు "ఇదిగోనమ్మా, ఈ చీర చూడండి. ఇదే రంగు, ఇదే షిఫాన్‌క్లాత్. జరీ పువ్వులు లేవు కనక ధర తక్కువ పడుతుంది. మీరు కావాలనుకుంటే అర్వాత ఎప్పుడయినా కుట్టించుకోవచ్చు."

ఇద్దరికీ నచ్చింది ఆ సలహా. స్లైయిస్ చీరకొని బయటకు వచ్చారు.

రాముకి ఇల్లుదొరికి, భార్యని తీసుకొని వచ్చి అక్కగారింటినించి వెళ్లేసరికి రెండు నెలలు పట్టింది. ఈ రెండు నెలల్లోను అతని స్నేహితుడు కనకరాజుతో కల్పనకి మంచి స్నేహం ఏర్పడింది.

రోజూ టైపుక్లాసుకి కల్పన వెళ్లే సమయానికి వస్తాడు కనకరాజు. ఆమెతో

## ఏప్రిల్-మే కాలంలో 33 రైలు ఇంజన్ల ఉత్పత్తి

రైలింజన్లు, రైలు పెట్టెలు తయారుచేసే రైల్వేశాఖ, కర్మాగారాలలో గత ఏప్రిల్ — మే నెలలో 33 రైలింజన్లు తయారయ్యాయి. అన్ని సౌకర్యాలు అమర్చిన 94 రైలు పెట్టెలు ఈ సౌకర్యాలు అమర్చని 96 పెట్టెలు తయారయ్యాయి. చిత్తరంజన్ ఫ్యాక్టరీలో 10 బ్రాడ్‌గేజ్ ఎలక్ట్రిక్ రైలింజన్లు, నాలుగు డీసెల్ షంటింగు ఇంజన్లు తయారయ్యాయి. వారణాసిలోని డీసెల్ ఇంజన్ల ఫ్యాక్టరీ 14 బ్రాడ్‌గేజ్ ఇంజన్లను, ఐదు మీటర్‌గేజ్ ఎలక్ట్రిక్ — డీసెల్ ఇంజన్లను తయారుచేసింది. పెరంబూర్‌లోని రైలుపెట్టెల కర్మాగారం అన్ని సౌకర్యాలు అమర్చిన 94 రైలు పెట్టెలను, ఈ సౌకర్యాలు అమర్చని 96 పెట్టెలను తయారుచేసింది

ఈ మూడు విభాగాలలోనూకూడా ఉత్పత్తి ఈ ఆర్థిక రంగం మొదటి రెండు మాసాలకు నిర్ణయించిన లక్ష్యం మేరకు సాగింది.

ప్రభుత్వరంగం సంస్థ అయిన హిందూస్తాన్ కేబుల్స్‌లో గత — ఏప్రిల్—మే మాసాలలో ఉత్పత్తి 12.89 శాతం పెరిగింది గత సంవత్సరం ఇదే రెండు మాసాలలో ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తుల విలువ 5.97 కోట్లు కాగా, ఈ ఏడాది రెండు మాసాలలో ఉత్పత్తి 6 74 కోట్లు ఉన్నది

కబుర్లుచెపుతూ శ్రీపు ఇన్‌స్టిట్యూట్ వరకు నడుస్తాడు. ఒక్కోసారి క్లాసు అయిపోయేవేళకి బయట వెయిట్ చేస్తూ ఉంటాడు. అతను తనపట్ల చూపే శ్రద్ధ కల్పనకి ఎంతో ఆనందంగా ఉంటుంది. జీవితాన్ని అతనితో పంచుకున్నట్లు కలలు కంటూఉంటుంది. ఎప్పుడూ ఊహాలోకంలో కాలంగడిపే కల్పనకి ఎన్నో కలలు... అన్ని కలల్లోనూ కమ్మనిదో కల ... ఆ కమ్మని కలలో —

జరీ ఎంబ్రాయిడరీ చేసిన గులాబీ రంగు షిఫాన్ చీరలో తను గులాబీ పూవులా ముగ్ధమనోహరంగా మెరిసిపోతూ ఉంటుంది. తన ప్రక్కనే రాజా —

రాజుకి తెల్లని దుస్తులు బాగా నప్పుతాయి. ఆ దుస్తుల్లో ఉన్నాడతను. తమ వీధి చివర,, తనకోసం ఎదురుచూస్తూ ఉంటాడతను.

జడలో గులాబీలతో వెళ్తుంది తను.

ఇద్దరూ కలిసి ఖుషీగా నవ్వుకుంటూ హుషారు మాటలు రువ్వుకుంటూ వో టాక్సీ ఎక్కి 'రవీంద్ర భారతి'కి వెళ్తారు (కల్పన ఎప్పుడూ టాక్సీ ఎక్కలేదు! 'రవీంద్ర భారతి' లోనికి వెళ్లలేదు.)

అక్కడ వెనకసీట్లలో వాలి, రాజు భుజంపైన తలవాల్చి తన దుస్తుల పైనున్న సెంటువాసనలు ఇద్దర్నీ మత్తెక్కిస్తూంటే అందరూ నిశ్శబ్దంగా స్టేజీపైన జరుగుతున్న భరతనాట్యం చూస్తూంటే, అలా రాజు స్పర్శలోని ఆనందాన్ననుభవిస్తూ ఉంటుంది తను.

రవీంద్రభారతి నుండి బయటకు వచ్చాక తామిద్దరూ చట్టాపట్టాలు వేసుకొని నడుచుకుంటూ, 'ఫిర్‌దౌజ్ వోపెన్ ఎయిర్ రెస్టారెంట్'కి వస్తారు. (అక్కడ రంగు రంగుల గొడుగుల క్రింద కూర్చున్న జంటలను చాలాసార్లే చూసింది కల్పన!)

యూనిఫారమ్‌లో బట్లర్లు హడావిడిగా అటు ఇటు తిరుగుతుంటే, వో చెట్టు కింద లైట్ల వెలుగులో తామిద్దరూ, నిశ్శబ్దంగా కూర్చొని ఐస్‌క్రీమ్ తింటారు. చలాకీగా కేరింతలు కొట్టటంలో కంటె, నిశ్శబ్దం నిండి ఉన్న సాన్నిహిత్యంలో మాధుర్యం కనిపిస్తుంది వారి కప్పుడు!

రాత్రవుతున్నా యిళ్ళకి వెళ్ళాలనిపించదు ఇద్దరికీ... మవునంగానే టాంక్ బండ్‌కి వెళ్తారు. హుసేన్ సాగర్‌లో లైట్ల ప్రతిబింబాలు చూసుకుంటూ, చల్లని గాలి మృదువుగా శరీరాలను స్పృశిస్తుంటే, బ్రిడ్జి రెండు మైళ్ళ పొడవునా నడుస్తారు ప్రపంచంలో తామిద్దరే తప్ప మరెవరూ లేరేమోననే అనుభూతి కలిగిస్తుంది ఆ నడక.

వంతెన చివర మరో టాక్సీ ఎక్కి తమ యింటికి వచ్చేస్తారు దిగబోతుంటే, రాజు చటుక్కున చేయి పట్టుకొని ఆపేస్తాడు. వారించే లోపలే తమ పెదవులు కలుస్తాయి ఆ మధురిమని ఆస్వాదిస్తూ, అలాగే ఉండిపోవాలనిపించినా, తెలివి తెచ్చుకొని పారిపోతుంది తను.


జీవితపర్యంతం మీరు వాడుకోగల సైకిల్ ల్యాంప్‌ను
కొనుక్కునేందుకు మూడు నిమిషాలను వెచ్చించండి.



మొదటి నిమిషం:
కిరసిన్ ల్యాంప్‌తో చాలా శ్రమపడవలసివుంది కష్టమైన నిర్వహణ. ఆరిపోగలదు బాగా గాలి వీచినా, వర్షం కురిసినా యీ ల్యాంప్ నిరుపయోగమైనది, పైగా వెలుతురును స్వల్పంగానే యియ్యగలదు.

రెండవ నిమిషం:
బ్యాటరీ ల్యాంపో? మరి దీనిని కొంత సర్వత్రా బ్యాటరీ సెల్లులకు కొనేందుకై వ్యయం చేయాలిగదా అదీగాక, ఎవరైనా దీనిని సులభంగా దొంగిలించుకు పోవచ్చు

మూడవ నిమిషం:
మరి కర్తవ్యం? వెలుతురునీ ప్రకాశవంతంగా చేకూర్చగల, దొంగిలించుటకు సులభసాధ్యం కాని, అందమైన మిల్లర్ డైనమో ల్యాంప్ సెట్ కొనుక్కోండి. ఇది జీవిత పర్యంతం చక్కగా పనిచేయగలదు.



6 లేక 12 వోల్టుల ల్యాంపసెట్లలో మీకు నచ్చిన దానిని ఎన్నుకోండి.

MILLER

మిల్లర్ డైనమో ల్యాంప్ సెట్ వెలుగును యిచ్చి దారిని చూపిస్తుంది

TI

టిఐ మిల్లర్ లిమిటెడ్,
మద్రాసు

నవ్వుకుంటూ తన రూమువైపు నడుస్తాడు రాజు.

ఆ రాత్రి తనకి నిద్రే పట్టదు. పర్సాడు "ఉదయమే మామయ్యతో మాట్లాడుతాడు రాజు. తర్వాత పెద్దవాళ్ళ మధ్య మాటలు మొదలవుతాయి...

పదహారేళ్ళ కల్పన ఊహలు అంతకు మించి పోలేదు ఇంతటి మధురమైన కల నిజం చేసుకోవాలనే కోరిక బలపడింది ఆమెలో

వో రోజు రాజుకి వివరించింది కల్పన. ఈ కలని విని నవ్వేశాడతను: "నీ కెవరు పెట్టారో కాని కల్పన అనే పేరు బాగా సూట్ అయింది. ఎప్పుడూ కల్పనా లోకంలో విహరిస్తూ వుంటావు!"

"నిజం చెప్పు రాజూ ఆ కల నిజం చేసుకోవాలని నీకు మాత్రం అనిపించటం లేదూ ?"

"తప్పకుండా నిజం చేసుకుందాం!" అంటూ కల్పన చేతిరో చేయివేశాడు రాజు.

టైపు నేర్చుకుంటూనే డబ్బు సంపాదించే మార్గాలు వెతకసాగింది కల్పన. నలుగురు చిన్న పిల్లలకి ట్యూషన్‌చెప్పే అవకాశం దొరకటంతో కలిగిన ఆనందం అంతా ఇంతాకాదు. రెండు నెలలు జీతం సమకూరాక, మామయ్య ప్రెజెంట్ చేసిన చీరపై జరీ పూలు కుట్టించింది. వో సెంటుబాటిల్‌కూడా కొనుక్కుంది.

రవీంద్రభారతికి, హోటల్‌కి, టాక్సీలకి అవబోయే ఖర్చు లెక్కవేసింది. ఇంకా కొన్ని నెలలు పనిచేస్తేకాని నిజం కాదు! కొన్ని నెలలు .. అబ్బ!.. నిరాశే అనిపించినా, 'తప్పదు వెయిట్ చేయాలి' అనుకుంటూ నిబ్బరం తెచ్చుకుంది.

ఈలోగా రాజుకి గుమాస్తా ఉద్యోగం దొరికింది వో కంపెనీలో ఎంతో ఉత్సాహంగా కల్పనకి ఉద్యోగం లభించిన వార్త చెప్పి "ఎలాగో ఫస్టు తారీకువరకు వోపిక పట్టు కల్పనా నీ కల నిజంచేస్తాను" అన్నాడు

సంతోషం వెల్లివిరిసిందికల్పనముఖంలో.

పదిహేనవతారీకు రవీంద్ర భారతిలో భరతనాట్య ప్రదర్శన ఒకటి ఉన్న సంగతి పేపర్లోచూసి, ఆ రోజు ఫిక్స్‌చేసింది తమ ప్రోగ్రామ్‌కి

ఒకటవతేదీ మధ్యాహ్నం టైపుక్లాసులో ఉండగా ఫోన్ వచ్చింది రాజువద్దనించి.

"వెంటనే ఇంటికి రమ్మని టెలిగ్రామ్ ఇచ్చారు నాన్న! ఇప్పుడే వెళ్తున్నాను" కంగారుగా చెప్పాడు.

కల్పనకి కాస్త భయం అనిపించింది. అయినా "నీవేం కంగారుపడకు రాజూ. వెళ్లగానే ఉత్తరం రాయి నాకు" అంది.

వెళ్లగానే ఉత్తరం వ్రాయలేదు రాజు. కల్పనకి ఆత్రుతగా ఉంది.

పది రోజులకి వచ్చాడు. కల్పన ఒక స్నేహితురాలి యింటికి వెళ్ళివస్తుంటే ఎదురయినాడు.

"ఎప్పుడొచ్చావు రాజూ? ఎలా ఉన్నావు? నన్ను చూడటానికి రాలేదేం ?" అడిగింది ఆత్రంగా.

"ఈ ఉదయమే వచ్చాను. సాయంకాలం మీ యింటికి రావాలనే అనుకున్నాను. మాబామ్మకి ఒంట్లో బాగులేక, నన్ను చూడాలని గొడవచేస్తే టెలిగ్రామ్ యిచ్చారు. ఇప్పుడు ఆవిడ బాగానే ఉంది."

**23-9-'77**

**వినాయక చవితి సంచిక**

"వెళ్ళాక నాకు లెటర్ రాయలేదేం ? నేనెంత కంగారుపడ్డానో తెలుసా ?"

చిన్నగా నవ్వి ఊరుకున్నాడు రాజు.

ఎందుకో అతడు ఉదాసీనంగా ఉన్నట్లనిపించి. "ఎందుకలా ఉన్నావు ?" అంది.

"ఎలావున్నాను? నైట్ బస్‌లో ప్రయాణం చేసి వచ్చానుకదూ?కాస్త అలసటగా ఉంది"

"అంతేకదా!" తేలికగా అంది.

"ఇంకనే వెళ్తాను. కాస్సేపు రెస్టు తీసుకోవాలి."

పదిరోజుల తర్వాత కనిపిస్తున్నాడు. అయినా తనతో మాట్లాడాలనే ఉత్సాహమే ఉన్నట్టు లేదు మనిషిలో! నిరాశగా అనిపించింది కల్పనకి. అతను వెనుదిరగబోతుంటే —

"మన ప్రోగ్రామ్ పదిహేనవ తేదీన ... గుర్తుంది కదూ ?" అంది చటుక్కున.

"మన ప్రోగ్రామా ? ఆఁ..! ఎందుకు గుర్తులేదు!" వెళ్ళబోతున్నవాడల్లా ఆగి కల్పన కళ్లలోకి దీక్షగా చూశాడో క్షణం. ఆ అమ్మాయి కళ్లలో కనిపించిన ఏవో భావాలకు చలించినట్లుయి, "నీ కల తప్పకుండా నిజంచేస్తాను కల్పనా!" మృదువుగా అని వెళ్లిపోయాడు.

అతని ధోరణి అర్థంకాని కల్పన అయోమయంగా చూస్తూ ఉండిపోయింది.

ఎదురు చూసిన రోజు రానేవచ్చింది. ఎన్నాళ్లగానో పెట్లోనేఉన్న కొత్తచీర కట్టుకొని మురిసిపోయింది కల్పన. "స్నేహితురాలితో కలిసి సినిమాకి వెళ్తున్నాన"ని చిన్న అబద్ధంచెప్పి ఇల్లుదాటింది ఆ సాయంత్రం.

అంతా అనుకున్నట్లుగానే జరుగుతున్నది కల్పనకి ఎంతో ఉత్సాహంగా ఉంది.

ఎంతో ఆనందంగా ఉంది.

చక్కని దుస్తులపైన, సినిమాలపైనా షికార్లపైన సరదాలుకల మనస్సు,వయస్సు కల్పనవి.ఆ సరదాలను తీర్చలేని పరిస్థితుల్లోనించి వెలికివచ్చి, ఒక్క సాయంత్రమైనా కలగా గడపగలగడంతో ఉరకలు వేస్తున్నది ఆ హృదయం.

అంతా బాగానే ఉంది కాని—

ఆ 'కాని'లోనే ఉన్నదంతా! ఏదో అసంతృప్తి. ఎక్కడో అసంపూర్తిగా ఉన్నట్లు భావన.

రాజు ధోరణి ఉదాసీనంగా ఉన్నదేమోననుకుంది మొదట. అతడి మాటలూ పొడిగానే ఉన్నట్లనిపించాయి.

రవీంద్రభారతిలో, మెత్తని సీట్లపైన చీకట్లో ప్రక్క ప్రక్కనే కూర్చునప్పుడు అతనివైపు వంగి, "ఒంట్లో బాగాలేదా?" అని అడిగింది తీయగా.

"బాగానే ఉన్నాను డియర్! డాన్స్ చూడు. ఉష్ మాట్లాడకు" ఆప్యాయంగా అతను పలకటంతో స్టేజీవైపు తిరిగి చూడసాగింది.

ఒక్కొక్కటే— టాక్సీ, రవీంద్రభారతి, హోటల్, టాంక్ బండ్‌పై నడక— అన్నీ కోరుకున్నట్లే జరుగుతున్నాయి.

చివరికి టాక్సీ కల్పన యింటి ముందు ఆగింది.

"వెళ్ళొస్తా రాజూ" అంటూ అతని వైపు చేయి జాపింది.

ఆ చేయి నందుకోలేదతను. "గుడ్‌బై" అన్నాడు పొడిగా.

ఇద్దరూ టాక్సీ దిగారు. రాజు ఫేర్

# డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

**వి. వి. ధి — పాములపాడు**

నా వయస్సు 19 సం. లు. • నా రక్తములో ఇసనోఫీలియా వున్నది. దీనివలన కొంచము ఆలసట ఎక్కువగా వుంటుంది. ఇది తగ్గుటకు ఏమి చెయ్యాలి.?

ఇదివరకెన్నో సార్లు వ్రాసినట్లుగానే మీకు కూడా ఈసనోఫీలియా ఒక రోగం కాదనీ — అది అంతర్గతమై ఉన్న ఒక రోగానికి [క్రిము లకి] నాందిగా ఏర్పడే లక్షణమనీ తెలియజేస్తు న్నాను.

మల పరీక్ష చేయించుకొని క్రిములు ఉన్నా యని తెలిసే వాటికి తగిన మందులు వైద్య సలహా పై వాడండి.

లేక వేరే ఇతర కారణాల వల్ల, అయితే పరీక్షా నంతరం వైద్య సలహా పొంది ఆ ప్రకారం చికిత్స పొందితే, ఈ స్నో ఫిల్స్ లెక్క తగ్గుతుంది. ఆయాసం, ఈ రోగ ప్రత్యేక లక్షణం కాదు. యునాని కార్బజాన్ ఫోర్ట్ మాత్రలు పూటకి ఒకటిగా రెండు పూట్ల వరుసగా 7 రోజులు వాడండి.

**వి. జి. ఆర్ — ఖరగ్‌పూర్**

నా స్నేహితుని కొడుకు పుట్టిన వారం దినముల వరకూ ఆరోగ్యముగానే వుండి ఎనిమిదవ దివసమున శరీరం పచ్చగా మారి చనిపోయాడు. చివరి మూడు దినములూ విరోచనము కలేదు?. ఈ విధంగా జరుగుటకు కారణం ఏమిటి?

ఈ రోగం హిమాలిటిక్ జాండిస్ అని నా అంచనా. రక్తంలో ఎర్రకణాలు కొన్ని కారణాల వల్ల కరగి, పోయి వాటి ముఖ్య పని అయిన ప్రాణవాయువుని శరీర భాగాలకు అందజేసే క్రియను చేయలేక పోతాయి. ఒకే సారి ఎక్కువ ఎర్రకణాలు, ఇలా నాశనమవటం వల్ల హిమోగ్లోబిన్ పిగ్‌మెంట్ శరీరంలో ఎక్కువగా చేరి కాలేయానికి శక్తికి మించిన పని అప్పచెప్పటం జరిగి, లివర్ ఫెయిల్యూర్ కామెర్లు తర్వాత ఏర్పడుతుంది.

ఒక్కోసారి కన్‌జెనిటల్ బిలియరీ సిర్రోసిస్ అంటే పుట్టుకతోనే కాలేయ నిర్మాణంలో ఏర్పడే లోపాల వల్ల కూడా ఇలా జరుగుతుంది. విరేచనం కాకపోవటానికి కాలేయంనుంచి ఉత్పత్తి అయ్యే పిత్తరసం లోపించటమే!

**పి. హెచ్. ఆర్ — విశాఖపట్నం**

మా పాప వయస్సు 5 సం. లు పాప ఆరో గ్యంగానే వుంటుంది. పొడవు మాత్రం వయ స్సుకి మించి వున్నట్లు అనిపిస్తోంది. ఇప్పుడు పాప పొడవు 38" పొడవు అదుపులో వుం చాలంటే ఏమి చెయ్యాలి?

మీ పాప పొడవు వయస్సుకి మించి ఉన్నదని ఎలా నిర్ణయించుకొన్నారో అర్థం కావటం లేదు! 5 సం. ల వయస్సు అంటే 5 పూర్తయి 6 వ సం జరుగుతున్నదనా? లేక 5 వ సం జరుగుతున్నదనా?

ఒక వేళ 5 వ సం తీసుకున్నా, 42 అంగుళాలనుంచి 44 అంగుళాల పొడవు ఉండ టం సక్రమ పెరుగుదలకి నిదర్శనం. మీ పాప 44 ఉండటం మామూలనే కదా అర్థం పొడవును అదుపులో ఉంచే ప్రయత్నం గురించి మీరు ఆందోళన పడటంఅనవసరం.

**పి. ఖర్. జమానగుంట**

కొన్ని నెలలుగా మా, అక్క 'కడుపులో నొప్పి' నీరసముతో బాధపడుచుండెను. డిసెంబర్‌లో హాస్పి టల్‌లో ఎక్స్‌రే తీసి గర్భసంచీలో గడ్డ వున్నదని ఆపరేషన్ చేశారు. మరల ఇప్పుడు కడుపునొప్పి అని వెడితే ఇప్పుడు క్యాన్సర్ హాస్పిటల్‌కి వెళ్లమన్నారు. దీనివలన ఏమైనా ప్రమాదమా?

వైద్యుల సలహా ప్రకారం నడచుకోవటం—అన్ని విధాలా శ్రేయస్కరం కాబట్టి— ప్రమాదమేమోకాదో అనే దిగులు అనవసరం.

రోగాన్ననుసరించి చికిత్స, అదీ చేయతగినదైతేనే చేయటం జరుగుతుంది. నిరాశ, నిస్పృహలతో మథనపడేకన్నా దేవునిమీద భారంవేసి వైద్యుల సలహా ప్రకారం చికిత్స చేయించుకోవటం శ్రేయ స్కరం.

**ఎమ్. కె. ఎమ్. వెంకటాయపాలెం**

మా బాబుకు 5 సం.లు రెండవ సంవత్సరములో జలుబు, దగ్గువచ్చి, మెడమీద గోళీలులాగ వుండి, రెండు చెంపలు క్రింద వాచినది. డాక్టరును సంప్ర దించగా ట్యూబర్ క్లోసిస్ అని మందులు వాడ మన్నారు. మందులు వాడిన తర్వాతగూడా అవిపూర్తిగా తగ్గలేదు. ఇప్పటికీ బాగాదగ్గుతాడు అప్పుడప్పుడు జ్వరము వస్తోంది.

వైద్యులు చెప్పినది, సరిఅయినదే! మందులు క్రమంగా, వైద్యుల సలహాను తూచా తప్పకుండా పాటిస్తే ఒకసంవత్సరంలో పూర్తిగా తగ్గిపోతాయి. మీరు అశ్రద్ధచేసి వుంటే అవి తగ్గక పోవటంలో ఆశ్చర్యంలేదు.

ఇప్పటికైనా — వారానికి రెండు స్ట్రెప్టో మైసిన్ ఇంజెక్షన్లు, ప్రతిరోజూ 30 మిల్లీ గ్రాముల ఐసోనెక్స్ మాత్రలు — ఒక సం. పాటు వాడితే తప్పక ఫలితం కనబడుతుంది. ఈ మందుల వాడకం మానకూడదు.

---

చెల్లించగానే వెళ్ళిపోయింది టాక్సీ.

అతను ఏమైనా చెప్తాడేమోనని ఎదురు చూసింది కల్పన కొన్ని క్షణాలు.

"రేపు మామయ్యతో మాట్లాడ్తా వుగా?" అంది అతన్నే చూస్తూ.

అమాయకంగా రెపరెప లాడుతున్న ఆ కను ఆ ముగ్ధబాలను చూస్తుంటే, గొంతు నిండు కొచ్చినట్లయింది రాజుకి. ఏదో చెప్పాలని రెండుసార్లు ప్రయత్నించి చెప్పలేక ఊరుకున్నాడు.

"ఏమిటి రాజూ, అలా చూస్తున్నావు?" విస్మయంతో కన్నులు విప్పారంగా అడిగింది.

"కల్పనా, నీ దగ్గర ఇంక నేను దాచ లేదు! మొన్న ఊరు వెళ్లినపుడు, బామ్మ చావుబ్రతుకుల్లో ఉన్నదంటూ, నా పెళ్లి చూడాలని ఆవిడ కలవరిస్తున్నదంటూ, నా

## క ల్ప న

యిష్టాయిష్టాల ప్రసక్తి లేకుండా నా పెళ్లి ఏర్పాటు చేశారు. ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. చావుబ్రతుకుల్లో ఉన్న ఆ వృద్ధురాలి కోసం నేనూ తలొగ్గాను చివరికి. అంతా హడావిడిగా నిమిషాల మీద జరిగిపోయింది. ఊరినించి వస్తూనే నీకు చెప్పేయాలనుకున్నాను. కాని నీ కల నిజం చేయాలనీ, ఒక్కపూటయినా నిన్ను సంతోష పెట్టాలనీ, ఈ విషయం నాలోనే దాచు కున్నాను. నిన్ను మోసంచేసే ఉద్దేశంతో మాత్రం కాదు." అతని ప్రయత్నం లేకుం డానే మాటలు దొర్లి వస్తున్నాయి.

దిమ్మెరపోయి చూస్తున్నది కల్పన.

'కల్పనా ... అలా చూడకు ... ప్లీజ్, నన్ను క్షమించు." మెల్లిగా వెనక్కి తిరిగి వెళ్లిపోయాడు.

కల్పనకి చటుక్కున కళ్లలో నీళ్లు తిరిగాయి. కోపం, బాధ పెనవేసుకురాగా అంతకు మించిన జాలితో—తనమైన తనకే జాలి—మది నిండి పోయింది.

దూరంగా చీకట్లో కలిసిపోయాడు రాజు.

ముఖం కప్పుకొని రోదిస్తూ ఇంట్లోకి వెళ్లిపోయింది కల్పన. ఎదురయిన అమ్మకి అస్తవ్యస్తంగా ఏదో సమాధానం చెప్పి, మలినమైన ముఖాన్ని చీరతో తుడుచు కుంటూ ప్రక్కమీద వాలింది. అది ఏంచీరో మరిచిపోయింది ఆ సమయంలో.

కల్పన కల కరిగిపోయింది.

మళ్లీ ఎన్నడూ, కలలు కన లేదు కల్పన.